

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

చిత్తూరు తిరుపతి

బుధవారం 04 మార్చి 2026






# ఎన్జీఓల ముసుగులో పేదల డేటా చోరీ

ఎన్జీవోల ముసుగులో పేదల వ్యక్తిగత వివరాల సేకరణ

పేదల వివరాలు ప్రైవేటు సంస్థలపాలు కాకముందే.. మండలాధికారులు విచారణ చేపట్టాలని ప్రజల డిమాండ్

**తిరుపతి స్పెషల్ కరస్పాండెంట్, మేజర్‌న్యూస్** ప్రభుత్వ పథకాల పేరుతో అమాయక పేద ప్రజలను మభ్యపెడుతూ, వారి వ్యక్తిగత సమాచారాన్ని ప్రైవేటు సంస్థలు చేజిక్కించుకుంటున్న ఉదంతం వాకాడు మండలంలో కలకలం రేపుతోంది. ఎన్జీవోలు, ప్రైవేటు సంస్థల ప్రతినిధులమని చెప్పుకుంటూ వస్తున్న కొందరు వ్యక్తులు, పేదల డేటాను సేకరించి సైబర్ నేరాలకు బాటలు వేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో ప్రైవేటు సంస్థల ప్రతినిధులు సంచరిస్తూ, ప్రధానమంత్రి బీమా పథకం అంటూ ప్రచారం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ వస్తుందని బూటకపు మాటలు చెబుతున్నారు. ఈ క్రమంలో పేద ప్రజల ఆధార్ కార్డులను లింక్ చేస్తూ, వారి నుంచి వేలిముద్రలు మరియు ఇతర వ్యక్తిగత వివరాలను సేకరించి కొన్ని కార్డులను అందజేస్తున్నారు.గ్రామస్తులు వీరిని నిలదీయగా. తమకు ఉన్నతాధికారుల అనుమతి ఉందని, ఇది లేబర్ డిపార్ట్‌మెంట్‌కు అనుసంధానమై ఉందని నమ్మిస్తున్నారు. తాము ఎన్ఆర్జీఎస్ మండలాధికారుల ఆదేశాల మేరకే సర్వే చేస్తున్నామని దబాయిస్తూ పనులు కానిచ్చేస్తున్నారు.

మిగతా 2లో..



# భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

రైతులు రీ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

ఐరాల మండల తహశీల్దార్ యం.లోకేశ్వరి

**ఐరాల, మేజర్‌న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల భూ సమస్యలు ను రిసర్వే ద్వారా పరిష్కారం చేయడమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని ఐరాల మండల తాహిశీల్ధార్ యం. లోకేశ్వరి అన్నారు. గతంలో చేసిన రిసర్వేలో రైతులు అసంతృప్తి చెందడంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రీసర్వేతో వ్యవసాయ రైతుల జాయింట్ పట్టాలు, పక్కా భాగిస్తులు కు తగాదాలు ఉన్న భూములు, అన్న దమ్ముల తగాధాల ఉన్న భూములు, భాగపరిష్కారం,వంటి భూసమస్యలు త్వరగా పరిష్కరించిన వెంటనే రైతులకు నూతన పద్దతిలో పట్టదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడానికే మీ భూమి- మీహక్కు అనేకార్యక్రమంను శ్రీకారం చుట్టిందన్నారు. మీ భూమి- మీభూమి కార్యక్రమం ద్వారా ఐరాల మండలంలో 18 రెవెన్యూ గ్రామాల్లో కూడా శరవేగంగా రీసర్వే చేపట్టుతున్నామన్నారు. రీసర్వే కార్యక్రమం పూర్తిఅయిన తరువాత రైతులకు రాజముద్ర కల్గిన,క్యూ ఆర్ కోడ్ పద్ధతి కూడిన నూతన పట్టదారు పాసుపుస్తకాలు ను అందజేయడం జరుగుతుందని తహశీల్ధార్ పేర్కొన్నారు. ఆ క్యూఆర్ కోడ్ పెట్టి దాన్ని

మిగతా 2లో..





# వైభవంగా కుమారధార తీర్థ ముక్కోటి

8లో





8లో

## శ్రీవారి ఆలయంలో దర్శనం ప్రారంభం

ముగిసిన చంద్ర గ్రహణం

రాత్రి 8.30 నుండి యధావిధిగా అన్నప్రసాద వితరణ




18 ఏళ్ళ సీనియార్టీ ఉన్నా ప్రయోజనం సున్నా.. ఏఎన్ఎం నర్సులపై వివక్షత.. సచివాలయల్లో వర్గపోరు..

# సచివాలయ కాంట్రాక్ట్ ఏఎన్ఎమ్‌లపై చిన్నచూపు..

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి

**ఐరాల, మేజర్‌న్యూస్** చిత్తూరు ఉమ్మడి జిల్లాలో ఉన్న గ్రామాసచివాలయాల్లో కాంట్రక్టర్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం నర్సులుపై సచివాలయ పర్మనెంట్ ఎ ఎన్ ఎం నర్సులు,సిబ్బంది చిన్న చూపు సూచి మా నఅసికంగా వేదిస్తుంట్లు కాంట్రక్టర్ పద్ధతి ఏ ఎన్ ఎం లు నర్సులును ఆవేదన వ్యక్తం చేశారు. 2008 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో చిత్తూరు జిల్లాలో సుమారు 155 మందిని కాంట్రక్టర్ పద్దతిలో ఎ ఎన్ ఎం నర్సులను ప్రాధమిక ఉప ఆరోగ్యకేంద్రాలలో నియమించింది. 2019 అక్టోబరు 2 గాంధి జయంతి పర్వదినం రోజున గ్రామ సచివాలయ వ్యవస్థను వై ఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

వివరాలు 2లో

# సచివాలయాల్లో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలపై చిన్నచూపు

మొదటిపేజీ తరువాయి

ఈ గ్రామవార్డుసచివాలయాల్లో సుమారు 14 వేల మందిని వివిధ శాఖల్లో ఉద్యోగాలలో నియమించింది. అందులో సుమారు1063 మంది ఏ ఎన్ ఎం నర్సులు ను నియమించింది. రెండుసంవత్సరాలు కాలం తరువాత 2021 అక్టోబరు 2 గాంధీ జయంతి పర్వదినం సందర్భంగా ప్రొబేషన్ డిక్లరేషీన్ రెగులర్ ఉద్యోగులుగా క్రమపద్ధ కరించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రెగ్యులర్ పే స్కెల్స్ వర్తింప జేయడం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా చిత్తూరు, తిరుపతి అన్నమయ్య జిల్లా లో సుమారు 1200 గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్య ఉపకేంద్రాలలో కాంట్రక్టర్ పద్దతిలో విధులు నిర్వహిస్తున్న 155 మంది ఏ ఎన్ ఎం నర్సులును ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చిత్తూరు, తిరుపతి, అన్నయ్య జిల్లాలోఉన్న 155 గ్రామ గ్రామ, వార్డు సచివాలల్లో ప్రభుత్వం నియమించింది. కాంట్రక్టర్ పద్ధతి లో విధులు నిర్వహిస్తున్న ఎ ఎన్ ఎం నర్సులను మేమురిగ్యులర్ ఎఎన్ఎం నర్సులు అని మేము చెప్పింది మీరు వినాలని చిన్నచూపు చూడడం, వర్గం చేసిపోరు పెట్టడం తో పాటు మానసికంగా వేధిస్తున్నారని పలువురు కాంట్రక్టర్ పద్ధతి ఎ ఎన్ ఎం లు వాపోతున్నారు.సచివాలయల్లో రిగ్యులర్ ఏ ఎన్ ఎం నర్సులు తోపాటు సిబ్బంది కూడా తమని సులకనగా చూచి హేళనగామాట్లాడుతున్నారని వారు ఆందోళన చెందుతున్నారు. సచివాలయ రిగ్యులర్ సిబ్బంది కాంట్రక్టర్ పద్ధతి ఎ ఎన్ ఎం నర్సులు పై వివక్షత పాటిస్తున్నారని అని వారు ఆరోపిస్తున్నారు. ఇదివరకే మేము అనేకసార్లు మా ఉద్యోగాసంఘం నాయకులకు , సభందిత అధికార్లు తమ సమస్యలను తెలియజేసిన వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చేత మానసిక వేదనకు గురికావాల్సి వస్తోందని వారు తెలిపారు. 18 సంవత్సరాలు గా కాంట్రక్టర్ పద్దతిలో ఎ ఎన్ ఎం నర్సులు గా విధులు నిర్వహిస్తూ నెలకు 22,500రూపాయలు జీతం తీస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు పెరగడంతో జీతాలు చాలక ప్రవేటు ఫైనాన్స్ ,వడ్డీ వ్యాపారులు వద్ద 100 రూపాయలకు 5 నుంచి 10 రూపాయలు చొప్పున వడ్డీలకు వేలరూపాయలు అప్పులు చేసి కుటుంబాలను పోషిస్తున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2019 నుంచి 2023 సంవత్సరం వరకు అనేకసార్లు తమసమస్యలను గురించి గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. కావున ప్రస్తుత ప్రభుత్వం తమ పై కరుణించి సచివాలయ సిబ్బంది వేధింపులు నుంచి కాపాడి కాంట్రక్టర్ పద్ధతి నుంచి రెగ్యులర్ చేసి తమ జీవితాలలో వెలుగు రేఖలు నింపాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా కాంట్రక్టర్ పద్ధతి ద్వారా విధులు నిర్వహిస్తున్న ఏ ఎన్ ఎం నర్సులు కోరుతున్నారు.

## అంజలాపురంలో విద్యా వికాస కేంద్రం ప్రారంభం



**వాకాడు, మేజర్‌న్యూస్** వాకాడు మండలం దుగరాజపట్నం గ్రామ పంచాయతీ లోని అంజలాపురంలో మంగళవారం సాయంత్రం శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా వికాస కేంద్రాన్ని వాకాడు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి వెంకట రమణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నిర్దేశించి మాట్లాడుతూ పాఠశాల ప్రారంభ దశ నుంచే విద్యార్థులు వికాసవంతులు కావాలన్నారు.తీర గ్రామాల్లో శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వికాస కేంద్రాలను మత్స్యకారుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీభారత్ ట్రస్ట్ చైర్మన్ కె కోటేశ్వర రావు, దుగరాజపట్నం సర్పంచ్ భర్త పూడి మహేంద్ర,కాపులు కె వచ్చయ్య, ఎ చిరంజీవి,బాబు, మత్స్యకార సంక్షేమ సమితి కార్యదర్శి కొండూరు వెంకటేశ్వర్లు, మత్స్యకార సంఘం నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు,ట్రస్ట్ టీచర్లు బలంగారి అమ్ములు,కె రజిత, ఇలేఖ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారమే
# ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజీ తరువాయి

స్కాన్ చేస్తే పట్టాదారు పాసుపుస్తకం లబ్ధిదారుల పూర్తి వివరాలు తోపాటు భూమి యొక్క వారసులుకు భూమి ఏ ప్రదేశము లో ఉందో తెలియక పోతే నేరుగా లొకేషన్ ఆధారంగా పొలంలోకి వెళ్లే గొప్ప అవకాశం కల్పించిందని తహిశీల్దార్ తెలిపారు. కావున ఐరాల మండలంలోని పలువురు ,చిన్న,సన్న పెద్దకారు రైతులు రీససర్వే చేస్తున్న రెవెన్యూశాఖ అధికార్లుకు సహకరించి రీసర్వేని సద్వినియోగం చేసుకోవాలని ఐరాల మండల తహశీల్దార్ యం.లోకేశ్వరి కోరారు.

## ఎన్జీవోల ముసుగులో
# పేదల డేటా చోరీ

మొదటిపేజీ తరువాయి



అవగాహన కార్యక్రమాల పేరుతో చూపిస్తున్న పత్రాలు కూడా బూటకమైనవని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో ఆధార్ వివరాలు, బయోమెట్రిక్ సమాచారం సేకరించడం ద్వారా బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు మాయం చేయడం వంటి సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో, గుర్తు తెలియని వ్యక్తులకు డేటా ఇవ్వడం వల్ల భవిష్యత్తులో పేద ప్రజలు ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

**స్పందించని అధికార యంత్రాంగం**

గ్రామాల్లో ఇంత జరుగుతున్నా మండల స్థాయి అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఈ డేటా చోరీపై విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో తక్షణమే అవగాహన సదస్సులు నిర్వహించి, ప్రజల వ్యక్తిగత సమాచారానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు మహిళలు ,కోరుతున్నారు. అసలు వీరికి అనుమతులు ఉన్నాయా.లేదా.అనే విషయాన్ని స్పష్టం చేయాలని, ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ డేటా చోరీకి అడ్డుకట్ట వేయాలని వాకాడు మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.గ్రామాల్లో జరుగుతున్న ఈ అక్రమ సమాచార సేకరణపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జపట్టాలి. అసలు ఈ ప్రైవేటు సంస్థలకు అనుమతులు ఎవరిచ్చారో తెలియజేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నూతన ఆలయ మహా కుంబాభిషేకంకు ఆహ్వానం



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ కామాక్షి సమేత అగస్తీశ్వరస్వామి వార్ల ఆలయ మహా కుంబాభిషేకం, నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంకు హాజరు కావాలని ఆలయ నిర్వాహకులు చెవిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆహ్వానం పలికారు. తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసానికి మంగళవారం చేరుకున్న గాంధీపురం మాజీ సర్పంచ్ శెల్వం, పలువురు గ్రామస్తులు రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిని కలసి ఆహ్వాన పత్రికను అందించారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు జరుగుతాయని, శుక్రవారం ఉదయం 8గంటలకు ఆలయ మహా కుంబాభిషేకం జరుగుతుందని వివరించారు. ఆ కార్యక్రమంలో తప్పక హాజరు కావాలని కోరారు. అలాగే అక్కడే వున్న ఎంపీపీ విడదల మాదవరెడ్డితో పాటు వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర నాయకులు ఉపేంద్రరెడ్డి, భానుకుమార్‌రెడ్డిలను కూడా ఆహ్వానించారు.

## "నేను మారాను" అంతా బూటకం
## "అంగన్వాడి కార్యకర్తలపై" కూటమి దాడులపై విమర్శలు

### - సిఐటియు నాయకులు




**గూడూరు, మేజర్‌న్యూస్** చిరు ఉద్యోగులను మోసగించి నేడు ఆర్థిక కష్టాలు అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్న కూటమి ప్రభుత్వ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా అంగన్‌వాడి కార్యకర్తలకు ఎన్నికలక మంఉదు ఇచ్చిన హామీలను పట్టించు కోక పోవడంపై ఆందోళన పథం పట్టారు. దీనిపై సోమవారం (2వ తేది) విజయవాడ ధర్నా చౌక్‌లో కూటమి ప్రభుత్వం పోలీసులచే దాడులు చేయించడం దుర్మార్గమని పేర్కొంటున్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంపై ఆందోళన చేస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలను ఉద్దేశించి "నేను మారాను" అంటూ చేసిన ప్రకటన అంతా బూటకమని మరోసారి తన నిజ స్వరూపం బయట పెట్టుకున్నట్లు విమర్శిస్తున్నారు. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సి.ఐ.టి యు) అనుబంధం ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా రిలే నిరాహార దీక్షలకు పిలుపునిచ్చారు. రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా, ప్రభుత్వం స్పందించక పోవడంతో మార్చి రెండవ తేదీ చలో విజయవాడ కార్యక్రమంలో చేపట్టడం జరిగింది. విజయవాడ లోనే "ధర్నా చౌక్" లో అంగన్వాడీలు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. విజయవాడలో అంగన్వాడి కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున అంగన్వాడీల ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి నాయకులను, కార్యకర్తలను, అరెస్ట్ చేసి వివిధ ప్రాంతాలకు తరలించారు. ఈ నిర్బంధాన్ని నిరసిస్తూ రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా గూడూరులో పాత బస్టాండ్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి మహిళా కామ్రేడ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం దొంగ దెబ్బ తీయడాన్ని తీవ్రంగా ఖండించారు. తెల్లవారుజామున నిద్రలో ఉన్న అంగన్వాడీలపై పోలీసులు ఒక్కసారిగా ధర్నా శిబిరంపై విరుచుకుపడి ఏ మాత్రం ముందస్తు సమాచారం లేకుండా ఒక్కసారిగా అంగన్వాడి మహిళలందరినీ టెంటు నుండి బయటికి వెళ్ళగొట్టడమే కాకుండా బలవంతంగా విచక్షణ కూడా మర్చిపోయి బట్టలు చెదిరిపోతున్నా, లెక్కచేయకుండా లాఠీలతో దాడులు చేయడం చాలా దుర్మార్గమని, ధర్నాలో ఉన్న అంగన్వాడీ నాయకులు కార్యకర్తలను అరెస్టులు చేసి సుదూర ప్రాంతాల్లోని పోలీస్ స్టేషనులకు తరలించడం చాలా దారుణమన్నారు. కార్యకర్తలు తిరిగి ఒక చోటకు చేరకుండా టెంట్లను సైతం కూల్చి వేయడం దుర్మార్గమైన చర్యలను తీవ్రంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోక పోగా తన వర్గ లక్ష్యాన్ని కనపరిచిందని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు, ఎ ఇంద్రావతి, బిఎస్ ప్రభావతి సెక్టార్ లీడర్లు మరియు గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, నాయకులు బి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ కూల్చివేతపై
# రైతు ఫిర్యాదు

**గూడూరు మేజర్‌న్యూస్**

గూడూరు మండలం కాంద్ర గ్రామంలో భూ వివాదం ఉద్రిక్తతకు దారితీసింది. కాంద్ర గ్రామానికి చెందిన నన్నూరు రమణయ్య తన భూమిలోకి వెళ్లకుండా కొందరు అడ్డుకుంటున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, వెందోడు గ్రామం సర్వే నెం. 81-1పి/2లో 4.50 సెంట్ల భూమిని గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 9909/2024 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చెప్పారు. అలాగే సర్వే నెం. 81-1లో 4.50 సెంట్ల భూమిని 2013లో కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. భూమి తన అనుభవంలో ఉండగా కంచె వేసి సాగు చేస్తున్నానని తెలిపారు. కరెంట్ మీటర్ కూడా తన పేరుమీద ఉందని వివరించారు. అయితే పల్లం వెంకటేశ్వరరావు, పల్లం జయమ్మలు కొందరితో కలిసి వచ్చి భూమికి వేసిన ఫెన్సింగ్ రాళ్లను తొలగించి దౌర్జన్యం చేశారని ఆరోపించారు. "ఈ పొలం మాది, మీకు దిక్కున్న చోట చెప్పుకోండి" అంటూ బెదిరించారని తెలిపారు. పోలీసులు తమను మాత్రమే పొలంలోకి అనుమతించడం లేదని, ప్రత్యర్థులు మాత్రం వెళ్లేందుకు అడ్డంకి కల్పించడం లేదని బాధితుడు వాపోయారు. ఈ విషయమై తహశీల్దారు, రెవెన్యూ డివిజనల్ అధికారి, డిఎస్పిలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సిసింద్రీ మాదిగ, ఎంఎస్‌పి జాతీయ కార్యదార్శి గొల్లపల్లి శ్రీనివాసులు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేత్కర్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ జిల్లా సూరిపాక ఉదయ్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ డివిజన్ నాయకులు పల్లెపాటి మస్తాన్ మాదిగ గూడూరు టౌన్ అధ్యక్షులు సాయినాథ్ సీనియర్ నాయకులు గోవింద శ్రీనివాసులు సీనియర్ నాయకులు ప్రశాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న
# వైసీపీనేత పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి



**కోట,మేజర్ న్యూస్** కోట మండలం అల్లంపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి మరొకసారి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే చిల్లకూరు మండలం కలవకొండ గ్రామానికి చెందిన బూదూరు సునీల్ అనే వ్యక్తి కొన్ని అనివార్య కారణాల వల్లన సూసైడ్ చేసుకొని చనిపోవటం జరిగింది. ఇతను ఒక ప్రవేట్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ ఉండేవారు.ఇతనికి ఇద్దరు చిన్న పిల్లలు భార్య ఉన్నారు. బూదూరు సునీల్ చనిపోయిన తరవాత ఆ కుటుంబం అయోమయంలో పడింది. కలవకొండ గ్రామం మొత్తం సమావేశమై ఈ అనాథ పిల్లలకు ఎవరు దగ్గరకి వెళ్తే వాళ్ళ కుటుంబానికి న్యాయం జరుగుతుందో అని నమ్మరో ఏమో మొత్తానికి ఆ గ్రామం నుంచి వందలాది మంది కోట మండలం అల్లంపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఇంటికి చేరారు. ఈ సమాచారని క్లుప్తంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డికి గ్రామస్తులు విన్నవించగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి మనసు చలించిపోయి తన మనసులో ఏం అనుకున్నాడో ఏమో ఆ పిల్లలకు నేను అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు. అంతే కాదు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50,0000 రూపాయలు ఆ గ్రామస్తుల చెంతలోనే ఆ చిన్న పిల్లలకు ఇవ్వటం జరిగింది. అలాగే శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మీకు అందరికి నేను అండగా ఉంటాను ఎవరు అధైర్యం పడద్దు అని భరోసా ఇవ్వడం జరిగింది.

## గాండ్ల సంక్షేమ సంఘం భవనానికి
# రెండు ఎకరాల స్థలం కేటాయించాలి



**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతిలో గాండ్ల కులస్తుల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం కేటాయించాలని ప్రధాని నరేంద్ర మోడీ సోదరులు ప్రహ్లాద మోదిని గాండ్ల సంక్షేమ సంఘం నేతలు కలిసి విన్నవించారు. తిరుపతిలో ఆయనను జిల్లాకు చెందిన గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు మర్యాద పూ ర్వకంగా కలిసి గాండ్ల, పెళ్లికుల సంక్షేమ భవనం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయిస్తే భవన నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని నాయకులు విన్నవించారు. గాండ్ల కులస్తులకు గానుగ నూనెను దేవాదాయ శాఖ దేవాలయాలలో కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ను విన్నవించడం జరిగిందన్నారు. సబ్సిడీతో కూడిన రుణాలను విద్యుత్ సబ్సిడీని ఇవ్వవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళమన్నారు. ప్రహ్లాద్ మోదీని కలిసిన వారిలో జెల్లీ మధుసూదన్, ప్రవీణ్, చంద్రకాంత్ బాబు, శాకం ప్రభాకర్, బండారి శ్రీనివాసులు, తిరుత్తని వేణుగోపాల్, గుణశేఖర్, మురళీధర్, వెంకటసుబ్బయ్య, జమున, ప్రవీణ్, పార్థులు ఉన్నారు.

### మాదాసు కృష్ణయ్యకి నివాళులర్పించిన టిడిపి నాయకులు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం రాయలచెరువు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదాసు కృష్ణయ్య స్వర్గస్తులైనారు రామచంద్రపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ 1982 వ సంవత్సరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఈరోజు వరకు తెలుగుదేశం పార్టీ సైనికుడుగా టిడిపి పార్టీ అభివృద్ధికి కష్టపడిన మాదాసు కృష్ణయ్య మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగభూషణం మాజీ వార్డ్ మెంబర్ రోసి రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ తరపున టిడిపి నాయకుడు మాదాసు మాధవయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.

### కొత్తపేటలో భారీగా తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. కుప్పం పట్టణం కొత్తపేట ప్రాంతానికి చెందిన ముస్లిం మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన కొత్తపేట నజీర్‌గ వారి కుటుంబ సభ్యులును, అనుచరులును, ముస్లిం పెద్దలను ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పీఎంకేఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్. సురేష్ బాబు పార్టీలోకి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం, సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం పార్టీ కట్టుబడి ఉందని, కొత్తపేట చేరికలు పార్టీ బలాన్ని మరింత పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమశీలో కుప్పం మున్సిపాలిటీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, 11వ క్లస్టర్ ఇంచార్జ్ కే.కన్నన్, కొత్తపేట యూనిట్ ఇంచార్జి ముఖేష్ అప్పు(ముఖేష్) ,మాజీ ఎంపీటీసీ కృష్ణన్,ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో కుప్పం మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయండి

- ప్రజా సంక్షేమానికి బాటలు వేయండి
- దేశాభివృద్ధిలో భాగస్వామ్యులవ్వండి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకం గ్రామీణ ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత మీడియా రంగంపై ఉన్నదనిచిత్తూరు ఎంపి దుగ్గిమల్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పట్టణంలోని హోటల్ ప్రభ ఇన్ గ్రాండ్ నందు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పి ఐ బి సంస్థ విజయవాడ ఆధ్వర్యంలో "వార్తాలాప్ – మీడియా వర్కషాపు" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఐ బి డైరెక్టర్ సురేష్ కుమార్, ఎల్ డి ఎం హరీష్ కుమార్, జిల్లా డ్వామా పిడి రవికుమార్, రాష్ట్ర వి బి జి రామ్‌జి యాక్ట్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సరైన సమాచారం చేరినప్పుడే అభివృద్ధి ఫలాలు అందరికీ చేరుతాయి" అని అన్నారు. గ్రామీణ స్థాయిలో పథకాల అవగాహన పెంచేందుకు జర్నలిస్టులు ముందుండాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసి ప్రతి సంక్షేమ కార్యక్రమాలు అమల లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని బాధ్యతగా అమలు చేయుచున్నావని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం 60% రాష్ట్ర ప్రభుత్వం 40 శాతంతో అమలలో గ్రామీణ ఆర్థిక జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని తెలిపారు, యువతకు, రైతులకు, మహిళలకు, వైద్యరంగం, విద్యారంగం, గృహం నిర్మాణంలో, కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా పథకాలు అమలు చేయుచున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండ ఎర్రజెండా..సిపిఐ



**గూడూరు, మేజర్‌న్యూస్** దోపిడీ ఉన్నంత కాలం పేదల పక్షాన ఎర్రజెండా పోరాటం చేస్తోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సమావేశం ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు సివిఆర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కార్మికులు అట్టడుగు వర్గాల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. భూ సమస్యలు, ఇళ్ల స్థలాలు, ఉపాధి వంటి అంశాలపై ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తూ, ఎర్రజెండా పేదలకు అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో మెడికల్ మాఫియా విళయతాండవం చేస్తుందన్నారు. ఇప్పటికే సిపిఐ తన పంథాలో మెడికల్ మాఫియా పై పోరాటం చేసిందన్నారు. ఏప్రిల్‌లో జరిగే ఎఐటియుసి మహా సభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐటియుసి నియోజవర్గ కార్యదర్శుల నారాయణ , బికెఎంయు నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాసా మూర్తి, ఏఐవైఎఫ్ నాయకులు సివిఎల్ సునీల్, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు జమాలుల్లా, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు మీరా భాయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్, రఘురామయ్య, జరీనా, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సందర్శనలో ప్రజలకు అవగాహన భద్రతపై ప్రత్యేక చైతన్యం



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం డెక్కిలి గ్రామంలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై అవగాహన. శక్తి యాప్, డయల్ 112 సేవల వినియోగంపై సూచనలు చేశారు. వెంకటగిరి నియోజక వర్గం డక్కిలి గ్రామాన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్, వెంకటగిరి సర్కిల్ ఆధ్వర్యంలో, డెక్కిలి ఎస్ఐ సిబ్బంది ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ నేరాల నివారణ పద్ధతులు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలు చట్టపరమైన పరిణామాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ పెంచాలని సూచించారు. అలాగే మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలను ఎలా ఉపయోగించుకోవాలో గ్రామస్తులకు వివరించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.గ్రామస్తులు చట్టాలను గౌరవించి, భద్రతా చర్యలు పాటిస్తూ, పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తేనే నేరరహిత సమాజం సాధ్యమని తెలిపారు.

# యువ శక్తి భాగస్వామ్యంతోనే వికసిత భారత్ సాధ్యం

## - అపోలో వేదికగా జిల్లా స్థాయి యువ పార్లమెంట్‌లో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** యువ శక్తి భాగస్వామ్యం తోనే వికసిత భారత్--2047 లక్ష్యం సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. జిల్లా స్థాయి "వికసిత భారత్ యువ పార్లమెంట్--2026" కార్యక్రమాన్ని మురకంబట్టులోని అపోలో యూనివర్సిటీలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఎంపీ ప్రసాదరావు హాజరు కాగా, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ అతిథులుగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా లోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ బాధ్యతలు, జాతీయ అభివృద్ధిలో యువత పాత్ర వంటి అంశాలపై చర్చలు నిర్వహించారు. "50 ఏళ్ల ఎమర్జెన్సీ -- భారత ప్రజాస్వామ్యానికి పాఠాలు"





అనే థీమ్ పై నిర్వహించిన ప్రత్యేక యువ పార్లమెంట్ సమావేశం ఆకర్షణగా నిలిచింది. ఎమర్జెన్సీ కాలంలోని పరిణామాలు, ప్రజాస్వామ్య బలోపేతానికి అవసరమైన జాగ్రత్తలపై విద్యార్థులు వాదోపవాదాలు సాగించారు.
అనంతరం చిత్తూరు ఎంపి దగ్గు మళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ, పార్లమెంటరీ వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు యువ పార్లమెంట్ మంచి వేదిక అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారానే ప్రపంచ మనుగడ సాధ్యమని, డిక్టేటర్లు, మోనార్కుల యుగం ముగిసిందని అన్నారు. 50 ఏళ్ల క్రితం దేశంలో ఎమర్జెన్సీ విధించడం వల్ల ఏర్పడిన పరిస్థితులను వివరించి, ప్రజాస్వామ్య పునాదులు బలంగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టంచేశారు. భారత్‌లో స్థిర ప్రభుత్వ వ్యవస్థ నడుస్తోందని, ప్రపంచంలోని అనేక దేశాలు అస్థిర ప్రభుత్వాల వల్ల సంక్షోభాలు ఎదుర్కొంటున్నాయని తెలియజేశారు. "వికసిత భారత్--2047 లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలి" అని ఆయన ఆకాంక్షించారు. ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ, యువతలో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య చైతన్యం, రాజ్యాంగ బాధ్యతలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఓటు విలువను యువత తెలుసుకోవాలని, రాజకీయ నాయకత్వం పెరగాలని సూచించారు. ఎమర్జెన్సీ కాలంలో జరిగిన పరిణామాలపై ఇప్పుడు జరుగుతున్న అధ్యయనాలు ప్రజల్లో అవగాహన పెంచుతున్నాయని తెలిపారు. విద్యార్థులు పార్లమెంటరీ విధానాన్ని అనుసరించి చర్చలు నిర్వహించారు. దేశ అభివృద్ధి, ఆర్థిక వృద్ధి, సాంకేతిక ప్రగతి, పర్యావరణ పరిరక్షణ, యువశక్తి సాధికారత వంటి అంశాలపై వాదోపవాదాలు సాగాయి. ముఖ్యంగా ఎమర్జెన్సీ అంశంపై జరిగిన చర్చ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. న్యాయనిర్ణేతల బృందం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసింది. జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందుతారని జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్ తెలిపారు. అపోలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు మార్గదర్శకత్వంలో కార్యక్రమం విజయవంతంగా సాగింది. కార్యక్రమంలో అపోలో యూనిట్ హెడ్ ఎస్.బాలరాజ్, అపోలో మోడల్ యునైటెడ్ నేషన్స్ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. సుధ పైపూరు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, యువజన శాఖ అధికారులు పాల్గొన్నారు.



# కాపర్ వైర్ల దొంగలు అరెస్టు.

**పెనుమూరు మేజర్ న్యూస్:** పెనుమూరు మండల పరిసర ప్రాంతంలోని వ్యవసాయ బావులు వద్ద గత వారం రోజులుగా బోరు, స్టాటరు వద్ద ఉన్న కాపర్ వైర్ల చోరీకి పాల్పడుతున్న దొంగలను పెనుమూరు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సందర్భంగా పెనుమూరు ఎస్సై శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో రైతు పొలాల్లో జరుగుతున్న కేబుల్ వైర్ చోరీలపై జిల్లా ఎస్పీ తుషార్ డ్యూ డి ఉత్తర్వులు మేరకు, చిత్తూరు ఎస్ డి పి ఓ శాంతి పర్యవేక్షణలో, ఈస్ట్ సీఐ రామచంద్ర ఆధ్వర్యంలో, పెనుమూరు ఎస్సై శ్రీనివాసులు తమ బృందంతో కేబుల్ చోరీ కి పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేసి ముమ్మరంగా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో మంగళవారం కొత్త రోడ్డు సమీపంలో అనుమానితులుగా ఉన్న ఇద్దరు వ్యక్తులు ఓ గోనెసంచెను తీసుకుని వెళ్తుండగా పట్టుకోవడం జరిగింది. వీరిలో ఒకరు తిరుపతి జిల్లా ఎర్ర వారి పాలెం మండలం నెరబైలు గ్రామానికి చెందిన సురేష్ నాయుడు కుమారుడు బాలాజీ(27) యువకుడు, అదేవిధంగా పెనుమూరు మండలం అతిమాకుల పల్లి గ్రామానికి చెందిన కుమార్ కుమారుడైన ఉదయ్(19) ఇరువురు కలిసి గత కొంతకాలంగా వ్యసనాలకు బానిసై రైతుల పంట పొలాల వద్ద ఉన్న బోరు, స్టార్టర్ కేబుల్ వైర్లు చోరీ చేయడం వాటిని కాల్చి వాటిని అమ్ముకోవటం వచ్చిన డబ్బులతో వ్యసనాలకు పాల్పడుతున్నారని విచారణలో తెలిపారు. అయితే బాలాజీ అనే యువకుడిపై తిరుపతి జిల్లా( తిరుపతి ఈస్ట్ అలిపిరి పాకాల పోలీస్ స్టేషన్ లో కూడా 12 కేసులు వరకు నమోదయ్యాయని పోలీస్ విచారణకు తెలిందన్నారు . ఈ మేరకు ఈ ముద్దాయిల వద్ద 245 మీటర్ల కేబుల్ వైర్ ను కాల్చిన 8 కేజీ వైర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కాపర్ వైర్ సుమారు 14,400 రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. దొంగతనానికి ఉపయోగించిన యమహా ఆర్ 15 మోటారుసైకిల్ ను కూడా స్వాధీనం చేసుకోబడినది. దాని విలువ సుమారు 90,000 వుంటుంది తెలిపారు. ఈ మేరకు వీరిపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

**పోలీసు వారి విజ్ఞప్తి:** మండలంలోని రైతులకు పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా రైతులకు తమ నివాసాలు, వ్యవసాయ బావులు బోర్లు వద్ద ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని ఎస్సై శ్రీనివాసులు రైతులను కోరారు.






## ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను సన్మానించిన

# టిడిపి మండల నాయకులు

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ను మంగళవారం చెన్నై సి ఎఫ్ సి హాస్పిటల్ లో మర్యాదపూర్వకంగా ఎస్ఆర్ పురం మండలం చీరసముద్ర గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శేఖర్ యువ నాయకులు సతీష్ నవీన్ కలిశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ను శాలువతో సన్మానించి సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందించారు అనంతరం కొంతసేపు ఎస్ఆర్ పురం మండల అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించారు అందరితో కలిసికట్టుగా అభివృద్ధి పనులు చేసుకోవాలని శేఖర్ సతీష్ నవీన్ సుధీర్ కు తెలియజేశారు.

## శివయ్య సేవలో సుప్రీంకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు సుప్రీం కోర్ట్ జడ్జి ఎస్ పి ఎన్ బట్టి కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానించి రాహు కేతు పూజ, అంతరాల దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఆలయ ఏ ఈఓ విద్యాసాగర్ రావు, ఆలయ పర్యవేక్షకులు నాగ భూషణం, ఏపీఆర్ఓ రవి, శేఖర్ బాబు, తిరుపతి ప్రోటోకాల్ జడ్జి గురునాథం, ధనుంజయ నాయుడు, స్థానిక కోర్టు ప్రోటోకాల్ జడ్జి శ్రీనివాస నాయక్, కోర్టు పర్యవేక్షకులు రవి పాల్గొన్నారు.



## జనసేన పార్టీ సభ్యత్వం నమోదు : - దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వం జనసేన పార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి చేయిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పేడు పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనవిజయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిరణ్ రామిశెట్టి. జనసైనికులు పాల్గొని సభ్యత్వ నమోదు ప్రక్రియను ఉత్సాహంగా కొనసాగించారు. ఉద్యమి సభ్యత్వం పొందిన వారికి పార్టీ గుర్తింపు, కార్యక్రమాల్లో ప్రాధాన్యత, కమిటీల్లో బాధ్యతలు, నాయకత్వ శిక్షణతో పాటు నాయకులుగా ఎదిగే అవకాశాలు లభిస్తాయని నాయకులు తెలిపారు. అదనంగా 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ద్వారా కుటుంబాలకు భరోసా కల్పించనున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 26 నుండి మార్చి 10 వరకు ఉద్యమి సభ్యత్వ నమోదు కొనసాగనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా



దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో జనసేన పార్టీ సభ్యత్వం ప్రతి మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయి నుండి జనసేన పార్టీ సభ్యులుగా ఉత్సాహంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సాహంగా ప్రజలు పాల్గొని జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు.

## 15న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగ మహోత్సవం

**- 14న అంకురార్పణ**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మార్చి 15న తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం మార్చి 14వ తేదీ సాయంత్రం 6 గం.ల నుండి 8 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం నిర్వహిస్తారు.ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా మార్చి 15న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహంచనున్నారు. మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.516/- చెల్లించి టికెట్ కొనుగోలుచేసి పుష్పయాగంలో పాల్గొనవచ్చు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 15న నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది.



## జిల్లా వ్యాప్తంగా విజువల్ పోలీసింగ్

**-ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విజువల్ పోలీసింగ్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ప్రజలతో నేరుగా మమేకమవుతూ భద్రత, చట్టాలపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా పోలీసులు చర్యలు చేపట్టారు. ముఖ్య కూడళ్లు, విద్యాసంస్థలు, మార్కెట్ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయ ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలుపుతున్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, ఓటీపీలు బ్యాంకు వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. మహిళలపై జరిగే నేరాల నివారణపై కూడా ప్రత్యేకంగా చర్చించారు. మహిళల భద్రతకు పోలీసులు కట్టుబడి ఉన్నారని, అత్యవసర సమయంలో డయల్ 112 వంటి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విజువల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత పరిరక్షణ లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతుంది.

## మహిళ అపహరణ యత్నంపై కేసు నమోదు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని ఆర్లపాడు గ్రామానికి చెందిన ఓవివాహిత మహిళను అదే ప్రాంతానికి చెందిన వాటంబేటి చంద్రశేఖర్ అనే వ్యక్తి ఆటోలో ఎక్కించుకొని అపహరణ ప్రయత్నం చేయడంపై బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు. గ్రామంలోని దళిత కాలనీకి చెందిన కొందరు మహిళలు సూళ్లూరుపేట సమీపంలో ఉన్న ఓ పరిశ్రమలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో నాలుగు రోజుల కిందట నైట్ డ్యూటీ పూర్తి చేసుకుని అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆటోలో తిరిగి ఇంటికి వెళుతున్నారు. మార్గం మధ్యలో పునబాక రైస్ మిల్ సమీపంలో తెలుగుగంగా కాలువ వద్ద అదే సమయంలో అక్కడ ఉన్న ఆర్లపాడు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి తన ఆటోలో ఇద్దరు మహిళలను ఆర్లపాడుకు ఎక్కించుకున్నాడు. అయితే వారిలో ఒకరిని ఆర్లపాడు దళిత కాలనీలోని మొదటి వీధిలో దించి, మరో మహిళను రెండో వీధిలో దించకుండా ఆటోతో సహా కాలనీ దాటి వాగు వైపుగా తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. అంతలో ఆటోలో ఒంటరిగా ఉన్న మహిళ కాలనీ వద్ద ఆపకుండా అడ్డుగా ఎందుకు తీసుకెళ్తున్నావు అంటూ చంద్రశేఖర్ ను గట్టిగా ప్రశ్నించింది. కానీ చంద్రశేఖర్ ఆటోను ఆపకుండా వేగంగా తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ప్రమాదం జరగబోతుందని గ్రహించిన మహిళ అరుపులు కేకలు వేస్తూ వేగంగా వెళుతున్న ఆటోలో నుంచి దూకేసి కేకలు వేస్తూ పరుగు పరుగున కాలనీలో ఉన్న ఆమె ఇంటికి చేరుకుని జరిగిన విషయం భర్తకు వివరించింది. అర్ధరాత్రి సమయంలో మహిళ కేకలు విన్న స్థానికులు జరిగిన విషయంపై ఆరా తీశారు. చంద్రశేఖర్ గతంలో కూడా పలువురు మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం, దాడులకు పాల్పడినట్లు తెలుస్తుంది. బాధితురాలు ఆమె భర్త కుటుంబ సభ్యులతో కలిసి జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ఐ ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపింది.

## కూనమరాజుపాళెంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం నింద్ర మండలం కూనమరాజుపాళెంలో కొలువై వున్న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం పౌర్ణమి పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు.ఈ క్రమంలో ఉదయం అమ్మవారికి, లక్ష్మీ నారాయణ ఉత్సవమూర్తులకు పవిత్ర జలములతో అభిషేకము తేశారు.అనంతరం లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీలక్ష్మీ నారాయణ హోమం జరిపారు. పూర్ణాహుతి కార్యక్రమంలో గీతామందిర ఆశ్రమం పీఠాధిపతి శ్రీ పుండరీక వరదానంద స్వామి పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రూపేష్ క్రిష్ణ ఆచార్యచే సామూహికంగా సత్యనారాయణ వ్రతం చేపట్టారు.అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రహణం కారణంగా మద్యాహ్నం 2 గంటలకు ఆలయ తలుపులు మూసివేశారు. ఈ సందర్భంగా గ్రహణం నియమాలు,గ్రహణం గురించి పలు విషయాలు తెలియజేశారు. గ్రహణానంతరం రాత్రి 7.30గం.లకు ఆలయం శుద్ధి చేసి, సంప్రోక్షణ, అభిషేక పూజలు నిర్వహించారు.





## పలమనేరు టీటీడీ గోశాలపై ప్రత్యేక దృష్టి

**– టీటీడీ జేఈఓ (వైద్యం, విద్య) డా. ఎ. శరత్**

**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరులో నిర్వహిస్తున్న గోశాలలో పశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు టి.టి.డి జేఈవో (వైద్యం, విద్య) డా.ఎ.శరత్ తెలిపారు.మంగళవారం ఆయన పలమనేరు గోశాలను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జే.ఈ.వో మాట్లాడుతూ.... గోశాలలోని పశువులకు సమయానికి మేత, త్రాగునీరు, అవసరమైన వైద్య సేవలు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సుమారు 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ గోశాలలో ప్రస్తుతం 542 పశువులు ఉన్నట్లు తెలిపారు. పశువులను మేత కోసం రోజుకు ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు వదలకుండా, ఉదయం ఒకేసారి మేతకు వదిలి సాయంత్రం షెడ్లకు తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఇప్పటికే 13 ఎకరాల్లో పచ్చిమేత అందుబాటులో ఉందని, గోశాలకు అనువైన భూమిని గుర్తించి మరింత విస్తీర్ణంలో పచ్చి గడ్డి సాగు చేయాలని సూచించారు. ప్రతి షెడ్లో పశువులకు అందిస్తున్న దాణా, షెడ్ల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, పరిశుభ్రత, వ్యాధుల నివారణకు అందిస్తున్న మందుల వివరాలను రోజువారీగా నమోదు చేసి బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న పిల్లల సంరక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో, పశువుల సంరక్షణకూ అంతే స్థాయిలో బాధ్యత వహించాలని సూచించారు. పశువులకు తగిన నీడ కల్పించేందుకు విస్తృతంగా చెట్ల మొక్కలు నాటాలని కోరారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ గోశాలను సందర్శించి, అక్కడ అమలు చేస్తున్న మెరుగైన పద్ధతులను అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం పలమనేరులోని గోశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టి.టి.డి గోశాల డైరెక్టర్ డా. ఏ.వీ.ఎన్. శివకుమార్, పలమనేరు ప్రత్యేక అధికారి డా. చైతన్య, వెటర్నరీ మేనేజర్లు డా. అనిల్ కుమార్, శివమనోహర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలలో నగలు కాజేయడానికి "మాస్టర్" స్కెచ్..

**– సీసీ కెమెరాల వల్ల పట్టుబడిన బడిపంతులు**
**– ఇతర నిందితుల కోసం పోలీసుల వేట.**
**– నిందితులను జైలుకు పంపాల్సిందే... బాధితులు ఆవేదన..**

కార్వేటి నగరం: మేజర్ న్యూస్: అతనొక ప్రభుత్వ ఉద్యోగి,, కాదు... కాదు... అతనొక "బడి పంతులు" అతని అలవాట్లు ఎనలేనిది .. నిత్యం జూదం... లంజరికం.. ఇలా ఇలా.. మరెన్నో అలవాట్లకు బానిసై... ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తెచ్చే విధంగా అతని అలవాట్లు పెడదారిన అంటే బజారున నిలబెట్టాయి. కారణం అతనికి నిత్యం డబ్బు అవసరం. తన అవసరాలను తీర్చుకోవడానికి.. తన నివాసం ఉండే పరిసరాల గ్రామా ల లో... వచ్చే పోయే మహిళలను నిరంతరం పసికట్టాడు. ఇంతటితో ఆగకుండా.. మాస్టర్ ప్లాన్ తో నగలు కాజేయడానికి.. మరో ముగ్గురితో కలిసి పథకం వేశాడు. ఈ పథకంలో భాగంగా.. గత వారం 24 వ తారీకున, మంగళవారం రాత్రి 7 గంటల సమీపంలో దారి కాచిన ముగ్గురు ఆగంతకులు స్కూటీపై వెళ్తున్న ముగ్గుర మహిళపై అడ్డగించి.. ఉంచుకున్న మిరపపొడిని చల్లారు. ఈ క్రమంలో స్కూటీ నడుపుతున్న మహిళ పెద్దగా అరవడంతో ముగ్గురు దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. కార్వేటినగరం మండలం, కత్తిరి పల్లి గ్రామానికి చెందిన అనుమానితుడుగా ఉన్న వాసు బడిపంతులు ఈ పథకం రచించినట్లు సీసీ కెమెరా ద్వారా పోలీసులు గుర్తించారని బాధితులు చందన, జయసుధ తెలిపారు.



**దాడి జరిగిందిలా:** పొన్నగల్లు గ్రామానికి చెందిన చందన జయసుధల ప్రతిరోజూ ఉదయం తన స్వగ్రామం నుంచి తమిళనాడులోని పల్లి పట్టుకు బట్టల దుకాణంలో పనిచేయడానికి వెళ్తుంటారు. ఇదే మండలం కత్తిరి పల్లి గ్రామానికి చెందిన బడిపంతులు వాసు ఈ దారి దోపిడికి పథకం రచించాడు. సంఘటనకు మునుపు చందన జయసుధల బంధువులతో వీరి రాకపోకల గురించి అతను అడిగి తెలుసుకున్నాడని వారి సమీప బంధువులు తెలిపారు. ఈ క్రమంలో తనకు చేదోడు వాదోడుగా ఉండేవారిని, ముగ్గురు హనుమాయులను దారితోపిడి చేయడానికి పక్కా పథకం రచించాడు. ఈ పథకంలో భాగంగా 24 తారీకు గురువారం కార్వేటినగరం మండలం, కత్తిరిపల్లి - పొన్నగల్లు గ్రామాల నడిబొద్దున ఉన్న చెరువు కట్టపై దోపిడీకి ఒడిగట్టారు. ఈ క్రమంలో దోపిడీ చేయడానికి వాసు అనే అతను కత్తిరి పల్లి ఒక దుకాణంలో... 1/2 కేజీ మిరపపొడి తీసుకున్నట్లు సీసీ కెమెరాలు రికార్డు అయింది. మిరపపొడిని తన అనుమాయిలకు ఇచ్చి, ఆపై అతను కత్తిరిపల్లెలో వీరి రాక కోసం దారి కాచాడు. చందన, జయసుధ స్కూటీపై గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో కత్తిరిపల్లి దాటుకొని పొన్నగల్లు రహదారి వెంట వెళ్లడం గమనించిన వాసు,, ఫోన్ ద్వారా వీరి రాకను తన అనుమాయు లకు చేరవేశాడు . అనంతరం దారి కాచిన దుండగులు ఒక్కసారిగా స్కూటీపై వస్తున్న మహిళలపై మిరపపొడి తో దాడి చేశారు. ఈ మహిళలు ఏదో జరుగుతుంది నీ కేకలు వేయడంతో అటు పక్కనే ఉన్న గ్రామాల నుంచి.. మనుషులు పరిగెత్త రావడంతో... ఈ దుండగులు అక్కడి నుంచి పరారయ్యారని బాధితులు తెలిపారు. వీరితో పాటు చందన కూతురు ఇంటర్ పరీక్ష రాసి, అమ్మ పనిచేసే చోటికి చేరింది. ముగ్గురు స్కూటీ పై తెరవడానికి బయలుదేరారు. ఈ క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన అర్ధగంటలోపే.. సమాచారం తెలుసుకున్న పోలీసు శాఖ ఘటన స్థలానికి చేరుకుందన్నారు. ఈ క్రమంలో ఈ సంఘటనపై సమీపంలో ఉన్న కత్తిరి పల్లి గ్రామంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా ఫుటేజీలను పరిశీలించారు. ఈ ఘటన లో బడి పంతులైన... వాసు ఆచూకీ ఉన్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారని బాధితులు వివరణ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు మరలా మరలా జరగకుండా ఉండటానికి... పోలీస్ శాఖ తగు చర్యలు చేపట్టి న్యాయం చేయక ఉంచాలని బాధితులు కోపోయారు.

**ముగ్గురు దుండగుల ఆచూకీ కోసం వేట : ఎస్ఐ తేజస్విని**

ఈ ఘటనలో పాల్గొన్న.. ఒకరు.. లభించిందని... అతని ద్వారా ముగ్గురు ఆచూకీ కోసం.. జల్లెడ పడుతున్నట్లు, అలాగే బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తామని వివరణ ఇచ్చారు.

# వైభవంగా ముత్యాలమ్మకు పూజలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి కోట సమీపంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ఉదయం ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా తెల్లవారు జామునే అమ్మవారిని మేల్కొల్పి నిత్య కైంకర్య చర్యలు నిర్వహించారు. అమ్మవారికి, పసుపు, కుంకుమ, విభూది, పాలు, పెరుగు, తేనె ,నెయ్యి, కొబ్బరినీళ్లు ఇతర సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలను ధరింపజేశారు. విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సుబ్రమణ్యం, ఇక్కడ గ్రామస్తులు పాల్గొన్నారు.

# దూదేకుల ఆత్మీయ సమావేశం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో అత్యంత వైభవంగా రాయలసీమ నూర్ బాషా, దూదేకుల సంక్షేమ సంఘశీ నిర్మాణ క్రమంలో దూదేకుల కులస్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా నూర్ బాషా,దూదేకుల ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సునీల్ దత్ , తిరుపతి జిల్లా ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్. అబ్దుల్ గఫుర్, ఆంధ్రప్రదేశ్ నూర్ బాషా,దూదేకుల ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘ ప్రసిడెంట్ సిద్దయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కుల సర్టిఫికెట్ మంజూరు పైన రాజకీయంలో ప్రవేశం తదితర విషయాల పైన సుదీర్ఘంగా చర్చిశీచడం జరిగింది. అంతేకాకుండా దూదేకుల కులస్థులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఏ విధంగా ఎదగాలి అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై మాట్లాడి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా తీర్మానాలను చేశారు. ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరించనున్నట్లు అసోసియేషన్ పెద్దలు తెలియజేశారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లాకు చెందిన దూదేకుల కులస్తులైన ఆర్. షాజహాన్,పి. మహబూబ్ బాషా, ఎం రాంతుల్లా, కె. బాబు సాహిబ్, డి. మొహమ్మద్ రఫీ, ఎస్ షుక్కూర్, వి. మొహమ్మద్ రఫీ, బి. సుభాన్, బి నాగరాజు, ఎస్. ఇక్బాల్, కె. సిద్దయ్యా, డి. అల్లాహ్బాషు, మొహమ్మద్ కలిముల్లా, ఎస్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భూసమస్య పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**ఐరాల, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల భూ సమస్యలు ను రిసర్వే ద్వారా పరిష్కారం చేయడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మండల తహశీల్దార్ లోకేశ్వరి అన్నారు. గతంలో చేసిన రిసర్వేలో రైతులు అసంతృప్తి చెందడంతో రాష్ట్ర ప్రభుత్వం రీసర్వేతో వ్యవసాయ రైతుల జాయింట్ పట్టాలు, పక్కా బాగస్తులుకు తగాదాలు ఉన్న భూములు, అన్నద మ్ముల తగాధాల ఉన్న భూములు, భాగపరిష్కారం, వంటి భూసమస్యలు త్వరగా పరిష్కరించిన వెంటనే రైతులకు నూతన పద్ధతిలో పట్టదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడానికే మీ భూమి- మీహక్కు అనే కార్యక్రమంను శ్రీకారం చుట్టిందన్నారు. మీ భూమి- మీభూమి కార్యక్రమం ద్వారా మండలంలో 18 రెవెన్యూ గ్రామాల్లో కూడా శరవేగంగా రీసర్వే చేపట్టుతున్నామన్నారు. రీసర్వే కార్యక్రమం పూర్తి అయిన తరువాత రైతులకు రాజముద్ర కల్గిన,క్యూ ఆర్ కోడ్ పద్ధతి కూడిన నూతన పట్టదారు పాసుపుస్తకాలు ను అందజేయడం జరుగుతుందని తహశీల్ధార్ పేర్కొన్నారు. మండలంలోని పలువురు ,చిన్న,సన్న పెద్దకారు రైతులు రీసర్వే చేస్తున్న రెవెన్యూశాఖ అధికార్లుకు సహకరించి రీసర్వేని సద్వినియోగం చేసుకోవాలని ఐరాల మండల తహశీల్దార్ కోరారు.



# పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పాలిటెక్నిక్ కళాశాలలకు సంబంధించిన వివిధ కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. పదో తరగతి పాసైన వారు, 2026 లో 10 పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రినిపాల్, జిల్లా కోఆర్డినేటర్ డా. వై. ద్వారకనాధ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు మార్చి మూడో తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఓసి, బీసీ విద్యార్థులకు 400, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వంద రూపాయలు చెల్లించి వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ 25న పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఈ ఏడాది జిల్లాలో శ్రీకాళహస్తి రేణిగుంట పుత్తూరు నగిరితో పాటు నాలుగు అదనపు కొత్త పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ స్టడీ మెటీరియల్ ఏప్రిల్ రెండో తేదీ నుంచి 22 వరకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు సంప్రదించవచ్చని సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దామని ఎస్ఐ మారెప్ప అన్నారు. మంగళవారం కోగిలేరు క్రాసు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వీటివల్ల కొందరు ప్రాణాలు పోగొట్టుకుంటుండగా, మరి కొందరు అంగవైకల్యానికి గురౌతున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వాడాలని, కారు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ వేసుకోవాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని, రహదారి నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మండల అభివృద్ధి అంశాలపై కలెక్టర్‌ను కలిసిన ఎంపీపీ గోళ్ళ

**– అభివృద్ధి పనులకు వేగం**
**: ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధి అంశాలపై చర్చించేందుకు ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి మంగళవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సహకారం, జిల్లా పరిపాలన యంత్రాంగం సమన్వయంతో నియోజకవర్గ పరిధిలో రోడ్లు, తాగునీరు, విద్య, ఆరోగ్య రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం దిశగా అధికారులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని, మంచి ఎమ్మెల్యే, సమర్థవంతమైన జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధుల సమన్వయం వల్ల సామాన్య ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. జిల్లా అభివృద్ధి కోసం పరస్పర సహకారం మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# ఒత్తిడికి గురికాకుండా మానసికంగా సన్నద్ధంకావాలి



పాకాల, మేజర్ న్యూస్: ఈ నెల 16 వ తేదీ నుండి మొదలయ్యే10 వ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి గురికాకుండా మానసికంగా సన్నద్ధం కావాలని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. ఆయన మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామల చెరువు నందు 10 వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా చదువుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల్లో భయాన్ని పోగొట్టాలి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మానసికంగా చాలా దృఢంగా ఉంటారని తెలిపారు.ప్రభుత్వం విద్యార్థుల హాల్ టికెట్స్ పాఠశాలల వ్యక్తిగత లాగిన్ లో పెట్టడం జరిగిందని వాటిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డౌన్లోడ్ చేసుకొని ప్రింట్ తీసి హెడ్ మాస్టర్ సంతకం పెట్టి విద్యార్థులకు అంద చేయాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించి చదువుకున్న పాఠశాలకు,మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరి బాబు ,వెంకటేశు , ఉదయ్ ,సి.ఆర్.పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ విద్యార్థికి అభినందనలు

పాకాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాలంటీర్ బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి దినకర్ ను కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రమేష్ కుమార్ అధ్యాపకులు అభినందించారు. బెంగళూరులోని డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీలో వారం రోజుల పాటు జరిగిన ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత క్యాంపులు దినకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ధనకరణ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ కార్యక్రమం అధికారి డాక్టర్ మాసులమని, అధ్యాపకులు చిట్టి కళావతి, మెహనో, బెహరా, ఈశ్వర బాబు రమణమ్మ రేఖ కుమార్ రాజా ఢిల్లీ ప్రసాద్ లు పాల్గొన్నారు.

# విద్యార్థినులు ప్రలోభాలకు గురికావద్దు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థినిలు తమకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రలోభాలకు గురికా వద్దని అలాంటి పరిస్థితులు ఎదురైతే ధైర్యంగా వద్దని చెప్పడం అలవర్చుకోవాలని డీఎస్పీ శ్రీలత సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కృషిని పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం మహిళా పోలీస్ శక్తి టీం ఆధ్వర్యంలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి ఎం శ్రీలత హాజరై ఆడపిల్లలు తమకు ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైతే ధైర్యంగా వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియజేశారు. విద్యార్థినులకు మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న వివిధ రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డా టి నారాయణమ్మ మాట్లాడుతూ మహిళ ఇంటికి ఆధారమని, సమాజానికి ప్రేరణ దేశానికి శక్తి ఆమెనని పేర్కొన్నారు. అలాంటి మహిళలకు స్వేచ్ఛ, భద్రత, గౌరవం అనేవి వ్యక్తిగత విషయాలు కాదని, మహిళలు సురక్షితంగా ఉంటే సమాజం సురక్షితంగా ఉంటుందని, సమాజం సురక్షితంగా ఉంటే దేశం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం ఇన్చార్జి డా బి జ్యోతి పోలీస్ యూనిట్ హాస్పిటల్ వైద్యురాలు, డాక్టర్ మాధురి, సి.ఐ తమీమ్ అహ్మద్, ఏ ఎస్ ఐ గిరిజ, అధ్యాపకులు వై సునీత, కే శోభ, ప్రవీణ, విజయ కుమారి, పద్మిని, జయశ్రీ, ఇతర పోలీసు సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వైభవంగా హోలీ సంబరాలు..



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నగరంలోని పెద్దకాపు లేఅవుట్‌లో హోలీ పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువకులు, పెద్దలు ఆనందోత్సాహాలతో ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ ప్రాంతం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. గుండాల గోపీనాథ్ రెడ్డి పాల్గొని హోలీ పండుగ విశిష్టతను, సోదరభావం ఐక్యతకు ప్రతీకగా ఈ పండుగ ప్రాముఖ్యతను యువతకు వివరించారు. సమాజంలో ప్రేమ, సఖ్యత, సామరస్య భావాలు పెంపొందించేందుకు హోలీ పండుగ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. అందరి జీవితాలలో సుఖ సంతోషాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లోక ప్రభాకర్ నాయుడు, సుబ్బు యాదవ్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, స్థానిక ప్రజలు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# అంగన్వాడీ మహిళలపై దాడి అమానుషం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వైజాగ్‌లో వేతనాలు పెంపుకై జరుగుతున్న కార్యక్రమంలో అమానుషంగా అంగన్వాడీ మహిళలపై కూటమి ప్రభుత్వం అంగన్వాడీ మహిళలపై దాడులు జరిపించింది. ఈ దాడులను శ్రీకాళహస్తి వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తీవ్రంగా ఖండిస్తున్నాము అని పార్టీ నేత అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. అంగన్వాడీ మహిళలకు వైయస్సార్సీపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో అంగన్వాడీ మహిళలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మణి, ఈశ్వరయ్య, అన్వర్ బాషా, వెంకటరత్నం కల్పనా,వసంత, వాణి, సౌజన్య, పుష్ప, సక్కుబాయి, పట్టణ ప్రముఖులు కంట ఉదయ్ కుమార్, అంగన్వాడి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌ని కలిసిన పాలకుంట శ్రీనివాసులు



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుమలకు విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పలు అంశాలు చర్చించడం జరిగింది .అందులో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సకాలంలో నష్టపరిహారం అన్నడంలేదని త్వరగా మంజూరయ్యేందుకు తమరు కృషి చేయాలని కోరడంతో అందుకు ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం జరిపి ప్రభుత్వం నుంచే వచ్చేటువంటి సదుపాయాలను ఎస్సీ ఎస్టీ ప్రజలకు అందేందుకు తన వంతు కృషి చేస్తానని అదేవిధంగా సమీక్ష సమావేశాల్లో నా దృష్టికి వచ్చేటువంటి ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎస్సి, ఎస్టీ ప్రజల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని వీరు తెలిపారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారం - సెక్రటరీ, సర్పంచ్ సుబ్బయ్య



**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు పంచాయతీ ఈదులగుంటలో డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారనీ తెలుసుకున్న పంచాయతీ సెక్రెటరీ హరిప్రియ, తొట్టం బేడు పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య వెంటనే డ్రైనేజీలో పూడిక తీయించి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా ఈదులగుంట వాసులు పంచాయతీ అధికారులకు, సర్పంచుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్రమణ్యంకు సన్మానం



**తిరుపతి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు గా నియమితులైన కొలకలపూడి సుబ్రహ్మణ్యం ను టీడీపీ అధిష్టానం ఇటీవల నియమించారు. మంగళవారం సుబ్రహ్మణ్యంను టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. సత్కరించిన వారిలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్ రాయల్ లు ఉన్నారు. అంతకు మునుపు శ్రీ వేషాలమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ గా నియమితులైన జగదీష్ ను కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు సాలువ తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వెంటనే చెల్లించాలని ఎంపీడీఓ ఎల్ పురుషోత్తం అన్నారు. మండలం లోని పచ్చికాబలంలో దుకాణాల ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూలు, సంత వేలం వసూళ్లు, చేపల చెరువుల వేలం వసూలు, కుళాయి ఫీజులు, ఇతర పన్నుల వసూళ్లు వెంటనే పూర్తి చేయవలసినదిగా పంచాయతీ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. దుకాణదారులకు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో పచ్చికాపలం పంచాయతీ అభివృద్ధి అధికారి వెంకటేశు, డిజిటల్ అసిస్టెంట్ అఖిల్ పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్నను కలిసిన డా. మురుగన్



**పలమనేరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కో–ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ సి. ఆర్ రాజన్నను పలమనేరు పట్టణం గంటాఊరుకు చెందిన స్వర్ణ నంది అవార్డు గ్రహీత, తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, అన్నదాన ధర్మకర్త డాక్టర్, మురుగన్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం గంటవూర్ లో ఉన్న తిరుపతి గంగమ్మ దేవస్థానానికి రావాలని ఆయనను ఆహ్వానించారు. అదేవిధంగా విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అలంకరణతో భక్తులకు దర్శన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి.ఆర్ రాజన్ కు శాలువా కప్పి, పూల బొకే తో పాటు పండ్లు అందించడం జరిగిందన్నారు. తప్పకుండా తిరుపతి గంగమ్మ గుడి దర్శనానికి మీరు రావాలని ఆయన ఆహ్వానించారు.



## మన భూమి... మన హక్కు
## చర్చి ఆస్తుల పరిరక్షణకు ఉద్యమ ర్యాలీ

**పుత్తూరు, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఉన్న దక్షిణ ఆంధ్ర లూథరన్ చర్చి (ఎస్ఏఎల్‌సి)కు చెందిన చర్చి కాంపౌండ్ ఆస్తుల పరిరక్షణ కోసం క్రైస్తవ సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి. "మన భూమి--మన హక్కు, క్రైస్తవ భూమి పరిరక్షించాలి" అనే నినాదాలతో మార్చి 4న బుధవారం భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు సంఘ ప్రతినిధులు ప్రకటించారు. జర్మన్ మిషనరీలు కష్టపడి సంపాదించిన ఈ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత సంఘాలదేనని పేర్కొంటూ, వివిధ గ్రామాల క్రైస్తవులు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మార్చి 4న ఉదయం చర్చి కాలనీ నుంచి ప్రారంభమయ్యే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని క్రైస్తవ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** నాయుడుపేట పూతల పట్టు 71 వ జాతీయ రహదారి చెంబడి పాళెం వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.స్థానికుల సహాయం మేరకు సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై దారం ఆదిలక్ష్మి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు.ఎస్సై తెలిపిన వివరాలు మేరకు మండలంలోని చెంబడి పాళెం గ్రామానికి చెందిన మనుబోలు మధుసూదన్ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృత్యు వాత పడ్డాడు.మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.





## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఆర్కే రోజా

**విజయపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని పన్నూరు ఆదిఆంధ్రవాడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్ రాజ్ పిన్నమ్మ అయిన రాణమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం మాజీ మంత్రి ఆర్కే రోజా ఆగ్రామానికి విచ్చేసి రాణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షుడు దేగ సతీష్ యాదవ్, సర్పంచులు కుమార్, బాబు, సుబ్రహ్మణ్యం, భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు గోవిందరాజులు, జిల్లు దాసు, దేవా, ప్రతాప్ పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో జేఏసీ జిల్లా కో - చైర్మన్‌గా బిఎస్. బాబు



**తిరుపతి, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీవో తిరుపతి జిల్లా కో చైర్మన్ గా ప్రజా రవాణా శాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్న నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్యదర్శి బిఎస్ బాబు (బసినేని సురేంద్రబాబు)ను నియమించారు. బిఎస్ బాబును నియమించడం పట్ల ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రజా రవాణా శాఖలో పని చేస్తున్న ఎన్ఎంయు నేతలు, ఉద్యోగ సంఘ నాయకులు అభినందనలు చెప్పేందుకు క్యూ కట్టారు. బిఎస్ బాబు 28 సంవత్సరాల క్రితం ప్రజా రవాణా శాఖలో ఉద్యోగంలో చేరి కార్మిక సంఘం ప్రతినిధిగా చేరి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ డిపో సెక్రటరీగా, ఎన్ఎంయు జిల్లా, రాష్ట్రస్థాయి పదవులను అలంకరించారు. బిఎస్ బాబు సేవలను గుర్తించిన ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర నేతల సూచనల మేరకు ఎన్జీవో సంఘం జిల్లా కో చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా బిఎస్ బాబు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే ఊపిరిగా ప్రజా రవాణా శాఖలో సుమారు మూడు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తూ అటు అధికారులను, ఇటు ఉద్యోగులను చేసుకుంటూ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఉద్యోగ సంఘ నేతగా రాణిస్తూ డిపో స్థాయి ఉద్యోగ సంఘ నేత గా జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రజా రవాణా శాఖలో అంచలంచెలుగా ప్రత్యేక గుర్తింపును సంతరించుకున్నారు. భవిష్యత్తులో బీఎస్ బాబు ఏపీ ఎన్జీవో సంఘం లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ఉద్యోగుల పక్షాన పోరాడి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ప్రజా రవాణా శాఖలోని ఎన్ఎంయు ఉద్యోగ సంఘం నాయకులు, ఆయన అనుచరులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు.

## తిరుమల దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడుపై వైసీపీ నాయకుల ఫేక్ వీడియోలు

**– తెలుగుదేశం నేత రెడ్డి వారి గురువారెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైకాపా తమ రాజకీయ లబ్ది కోసం డైవర్షన్ పాలిటిక్స్ కోసం సాధింపులు కోసం తమ సోషల్ మీడియాలో టిడిపికి చెందిన ప్రముఖుల పై డీప్ ఫేక్ వీడియోలతో ఏఐటెక్నాలజీ ద్వారా వారి వ్యక్తిత్వాలను హననం చేస్తూ నీచ రాజకీయాలు చేస్తుండటం దారుణం అనైతికం అని తెలుగుదేశం నేత రెడ్డి వారి గురవారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు టిటిడి పాలనా వ్యవహారాలలో పారదర్శకంగా నీతి నిజాయితీగా నిబద్ధతతో తన విధులు నిర్వహిస్తున్నారు. బిఆర్ నాయుడు టిటిడి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రోజు నుండే వైసీపీకి చెందిన నాయకులు వారి విమర్శిస్తుండడం చూసాం, తను టిటిడి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటినుండి తిరుమల పవిత్రతకు , సామాన్య భక్తుల సౌకర్యాలుకు ప్రాధాన్యత ఇస్తూ వైకాపా పాలనలో టిటిడిలో జరిగిన అవినీతి, అక్రమాలను ఒకొకటిగా వెలుగులోకి తీసుకు వస్తుండటంతో ఇందుకు బాధ్యులు అయిన వైకాపా నాయకులు ఆయనపై కక్ష కట్టి ఆయనపై దుష్ప్రచారాలు చేస్తున్నారు. తిరుమల కల్తీ లడ్డు వ్యవహారంలో సిబిఐ ఛార్జ్ షీట్ దాఖలు చేయడం , సిబిఐ ప్రభుత్వంకు పంపిన నివేదికపై అధ్యయనం చేసి నాటి పాలక వర్గం సభ్యులు, అధికారులు పాత్రపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వన్ మ్యాన్ కమిషన్ నియమించడం , ఆ కమిషన్ విచారణ చేపట్టనున్న సమయంలో తమ పాపాలపై మరిన్ని ఆధారాలు వెలుగులోకివస్తాయి, చర్యలు యుంటాయి అని డైవర్సిన్ పాలిటిక్స్ కి దిగుతూ చైర్మన్ బి ఆర్ నాయుడుపై కక్ష గట్టి ఆయన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి, తద్వారా టిటిడి ప్రతిష్టను కూడా దెబ్బతీయడం కోసమే వైకాపా నాయకులు ఆయనపై డీప్ ఫేక్ వీడియోలతో తమ సోషల్ మీడియాలో దుష్ప్రచారంనకు దిగారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. ఇలాంటి ఎత్తుగడలతో తమ పాపాలను కప్పిపుచ్చుకోలేరు. బిఆర్ నాయుడు విశ్వసనీయతను, ఆత్మ సైర్యమును దెబ్బ తీయలేరు అని తెలిపారు.

## 8న మహిళా సదస్సు



**పలమనేరు మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి మరియు జాయినింగ్ ద డాట్స్ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో కళామందిరంలో మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పి.తులసినాథం నాయుడు, ధనంజయరామకృష్ణప్ప తెలిపారు. లిస్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్– మహిళల పాత్రలిఅనే అంశంపై ఉదయం 10 గంటలనుంచి సదస్సు జరుగుతుందన్నారు. సదస్సు అనంతరం మహిళా పారిశుద్ధ్య కార్మికులను సత్కరించనున్నట్లు తెలిపారు.

## వైభవంగా కుమారధార తీర్థ

# ముక్కోటి



**తిరుమల మేజర్‌న్యూస్,** తిరుమలలో మంగళవారం కుమార ధార తీర్థ ముక్కోటి వైభవంగా నిర్వహించారు. చంద్ర గ్రహణం కారణంగా పరిమిత సంఖ్యలో భక్తులను తీర్థానికి అనుమతించారు. శ్రీవారి సేవకుల సహకారంతో టీటీడీ అన్నప్రసాద విభాగం సిబ్బంది పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, పాలు, మంచినీరు పంచిపెట్టారు. వివిధ విభాగాల అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.







# శ్రీవారి ఆలయంలో దర్శనం ప్రారంభం

**తిరుమల మేజర్ న్యూస్,** శ్రీవారి ఆలయంలో మంగళవారం రాత్రి 8 గంటల నుండి భక్తులకు దర్శనం ప్రారంభమైంది. మధ్యాహ్నం 3.26 నుండి సాయంత్రం 6.47 గంటల వరకు చంద్ర గ్రహణం ఉన్న కారణంగా ముందుగా నిర్ణయించిన ప్రకారం ఉదయం 9 గంటలకు ఆలయ తలుపులు మూశారు.దాదాపు 10.30 గంటల అనంతరం మంగళవారం రాత్రి 7.30 గంటలకు ఆలయ తలుపులు తెరిచారు. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం, కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.

**అన్నప్రసాద వితరణ ప్రారంభం**

చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 9 గంటలకు మూసివేసిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్సును 7.30 గంటలకు తెరిచారు. వంటశాల శుద్ధి అనంతరం రాత్రి 8.30 గంటల నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ ప్రారంభమైంది. అదే విధంగా లడ్డు కౌంటర్లు కూడా పునః ప్రారంభమయ్యాయి.



## దామల్ చెరువులో

# ఘనంగా హోలీ

**పాకాల, మేజర్ న్యూస్:** పాకాల మండలం దామలచెరువు హోలీని మంగళవారం ఘనంగా నిర్వహించారు .పాఠశాలలకు సెలవులు కావడంతో ఉదయం నుంచి చిన్న పెద్ద మహిళలు అన్న తేడా లేకుండా వీధుల్లో రంగులు చల్లుకుని ఆనంద వ్యక్తం చేశారు .సామాజిక ఐక్యతను చాటి చెబుతూ మిఠాయిలో పంచిపెట్టారు.

## ప్రహ్లాద్ మోడీని సత్కరించిన కూటమి నాయకులు

**తిరుపతి, మేజర్ న్యూస్ :**

తిరుపతి పర్యటన కు విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోదీని మంగళవారం టిడిపి సీనియర్ నేత, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరా మయ్య నేతృత్వంలో కూటమి నేతలు శాలువ తో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని బహు కరించారు. సత్కరించిన వారిలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి, ప్రభాకర్ నాయుడు, జనసేన నాయకులు తిరుత్తని వేణుగోపాల్ కూటమి నేతలు ఉన్నారు.



# హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్‌పై 3 రోజులు శిక్షణా తరగతులు

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** సెన్సెస్-2027 లో భాగంగా మొదటి విడతలో హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్ చేపట్టడం జరుగుతుందని, పూర్తి డిజిటల్ విధానం లో నిర్వహించే ప్రక్రియ పై మార్చి 03 నుండి 05 వ తేదీ వరకు మూడు రోజులు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.మంగళవారం తిరుపతి ఎస్ వి యూనివర్సిటీ ప్రకాశం భవన్ లో జిల్లాలో నిర్వహించనున్న సెన్సెస్ - 2027 లో భాగంగా మొదటి విడతలో నిర్వహించే హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్ పై జిల్లా స్థాయి సంబంధిత అధికారులకు నిర్వహించనున్న మూడు రోజుల శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ క్రమంలో జే సి ఆర్. గోవిందరావు, ట్రైనీ కలెక్టర్ రఘు వాన్సీ, డి ఆర్ ఓ, రాష్ట్ర స్థాయి సెన్సెస్ అసిస్టెంట్ డైరెక్టర్ కే.సుప్రీజ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సెన్సెస్-2027 కార్యక్రమం దాదాపు 15 సం.ల అనంతరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ గతం కంటే భిన్నంగా పూర్తి డిజిటల్ విధానంలో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు గానూ సెన్సెస్ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ ను రూపొందించిందన్నారు. హౌస్ లిస్టింగ్, హౌస్ సెన్సెస్ ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా నిర్వహించవలసి ఉంటుందని. అధికారులు తమ విధిని నిబద్ధత తో నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ప్రధాన సెన్సెస్ అధికారిగా వ్యవహరిస్తారని, జాయింట్ కలెక్టర్ అదనపు సెన్సెస్ అధికారిగా, డి ఆర్ ఓ జిల్లా సెన్సెస్ అధికారిగా ఉంటార న్నారు. కార్పొరేషన్ స్థాయిలో కమిషనర్ ప్రధాన సెన్సెస్ అధికారిగా వ్యహరిస్తారన్నారు. మండల స్థాయిలో సూపర్వైజర్ లు, ఎన్యూమరేటర్లు ఉంటారన్నారు. ఈ ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బంది ఎప్పటికప్పుడు తమ పై అధికారుల సూచనలను పాటించవలసి ఉంటుందన్నారు. శిక్షణా తరగతులలో భాగంగా మెటీరియల్ ను అందించడం జరుగుతుందన్నారు. మెటీరియల్ చదివి పూర్తి అవగాహనతో ఎన్యూమరేటర్లకు వివరించాలన్నారు. జిల్లాలో సెన్సెస్ కార్యక్రమం ను రాష్ట్ర స్థాయి నుండి ఒక ప్రత్యేక అధికారి పర్యవేక్షించడం జరిగిందన్నారు. మాస్టర్ ట్రైనర్ లను త్వరలో ఎంపిక చేసి ఫీల్డ్ ట్రైనర్ లకు శిక్షణ ఇస్తారని, ఫీల్డ్ ట్రైనర్ లు మండల, మున్సిపల్ పరిధిలో ఛార్జ్ ఆఫీసర్ లకు, సూపర్వైజర్ లు, ఎన్యూమరేటర్లకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. డిజిటల్ విధానంలో నిర్వహించే ప్రక్రియను నిర్దేశించిన విధానంలో తప్పులు లేకుండా నిర్వహించాలన్నారు.






# రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఘన సత్కారం..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** మంగళవారం తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పాలకుంట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వి.రాజ్ కుమార్,కార్యదర్శి డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పాలకొండ శ్రీనివాసులు ఎస్టీ కమిషన్ చైర్మన్ తో ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న పలు అంశాలపై చర్చించారు. ఇందులో ముఖ్యంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అదేవిధంగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సకాలంలో నష్టపరిహారం అందడం లేదని, అవి త్వరగా మంజూరయ్యేందుకు కృషి చేయాల్సిందిగా కమిషనర్ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ.. త్వరలో రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి సదుపాయాలను ఎస్సీ ఎస్టీ ప్రజలకు అందెందుకు తన వంతు కృషి చేస్తానని అలాగే సమీక్ష సమావేశంలో తన దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ ఎస్టీ ప్రజల అభివృద్ధి కోసం తోడ్పాటు అందిస్తారని హామీ ఇచ్చారు.



# నేడు జాబ్ మేళా..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నేడు బుధవారం (4వ తేదీన) జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ నియామకాలకై ఏపీఎస్పీడీసీఎల్ అభ్యర్ధన మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్-ఎస్ డిసి) ఉద్యోగ నియామక ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఈ నెల 4వతేదీన ఉదయం 8:30 గం॥ల నుంచి జరిగే జాబ్ మేళాలో వివిధ ప్రైవేటు సంస్థల ప్రతినిధులతో అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించి, అభ్యర్థులను ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. 10వ తరగతి, ఐటిఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ/బి.టెక్., పాసైన అభ్యర్థులు ఈ ముఖాముఖికి హాజరై ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## పలమనేరులో ఘనంగా హోలీ పండుగ

**పలమనేరు మేజర్‌న్యూస్ :** పట్టణంలోని రాజస్థాన్ మార్వాడీలు ఘనంగా హోలీ పండుగను నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా చిన్నా పెద్ద తేడా లేకుండా మార్వాడీలు ఒకరినొకరు పసుపు కుంకుమలు పూసుకొని కేరింతలు కొడుతూ ఆట్లాడుకున్నారు. అదే విధంగా పట్టణంలోని ప్రజలతో కూడా వారు కలిసిమెలిసి హోలీ పండుగను జరుపుకోవడం సంతోష తగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో జై సింగ్, రాజేష్, గణపతి, మోడీ, హరీష్, మాషాజీ, దర్శన్, మోహన్ లాల్, దయాలాల్, అర్జీరాం, లలిత్ సింగ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ మహిళలు అరెస్ట్ అన్యాయం : సిఐటీయు

**వెంకటగిరి, మేజర్ న్యూస్:** అంగన్వాడీ మహిళలపై విజయవాడలో జరిగిన పోలీసు చర్యను ఖండిస్తూ ఈరోజు వెంకటగిరి ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వెంకటగిరి ప్రాజెక్టు కార్యదర్శి ఎన్. స్వరూప రాణి లు మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. తెల్లవారుజామున నిద్రలో ఉన్న అంగన్వాడీ మహిళలపై అకస్మాత్తుగా పోలీసులను దింపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. మహిళల పట్ల కనీస గౌరవం పాటించకుండా టెంట్లు కూల్చివేయడం, అరెస్టులు చేయడం వంటి చర్యలు ఖండనీయమని పేర్కొన్నారు. అంగన్వాడి మహిళలకు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. అంగన్వాడీ సిబ్బంది నేరస్తులు కారని, వారు సమాజానికి సేవ చేస్తున్న కార్మికులని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపుదల ఇతర హామీల అమలే వారి డిమాండ్ అని, అన్నారు. అణచివేతతో ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. అరెస్టయిన మహిళలను గుంటూరు జిల్లా సత్తెనపల్లి, ఏలూరు జిల్లా పోలవరం వంటి సుదూర ప్రాంతాలకు తరలించారని అన్నారు. ఒకచోట చేరకుండా అడ్డుకోవాలనే ఉద్దేశం



కనిపిస్తోందని అన్నారు. అంగన్వాడీ మహిళలు పిల్లలకు పోషకాహారం అందిస్తూ సమాజానికి పునాది వేస్తున్నారని, అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కోరారు. అరెస్టయిన అంగన్వాడీ మహిళలను తక్షణం విడుదల చేయాలని, పోలీసు చర్యపై నిష్పక్షపాత విచారణ జరపాలని అన్నారు. తమ పోరాటం శాంతియుతమని, అయితే సంకల్పం దృఢమని వారు స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే బలమని, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చే పిలుపుల్ని అందుకొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ ప్రాజెక్ట్ లీడర్స్, ప్రభావతి సుభాషిని, అన్నపూర్ణ,ఉషా, రమణమ్మ, ఉదయకుమారి, విజయ, పోలమ్మ, నవమణి, సిఐటియు వెంకటగిరి కోశాధికారి నిర్మల, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ప్రభుత్వం కల్పించాలి - సిపిఐ

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని సిపిఐ నాయకులు మించల శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం రాత్రి పగలు కష్టపడి విష సర్పాలు బారిన పడుతూ, చెమటోడ్చి పంటలు పెట్టుకుని పెట్టుకున్న పంటను



అమ్ముకునే సీజన్ లో మధ్య దళారులు మోకాలలో మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్న రైతన్నకు ఆదుకునే పరిస్థితి లేదన్నారు. రైతులకు నకిలీ మందులు, నకిలీ ఎరువులు, ప్రైవేటు షాపులు చలివిడిగా విక్రయాలు చేస్తూ కోట్ల రూపాయలు రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రైతు ఎకరాకు 50 వేల రూపాయలు వరకు ఖర్చు అవుతున్నదని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. దళారులను అరికట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలేరీ రంగయ్య. పొట్టియ్య. బాబు. చిన్నస్వామి. రైతు నారయ్య. రమేష్. పెంచలయ్య వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు - సిఐటియు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అరెస్టులతో అంగన్వాడీ ఉద్యమాన్ని ఆపలేరని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య తెలిపారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా అమరావతిలో శాంతియుత ధర్నా చేస్తున్న అంగన్వాడీలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ శ్రీకాళహస్తి అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఐటియు, ఎఐటియూసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం దిగొచ్చి అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. పలువురు అంగన్వాడి నేతలు పాల్గొన్నారు.




## సమస్యలు పరిష్కరించమంటే అరెస్ట్ లా

**- అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించమంటే ప్రభుత్వం వారిని అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. అంగన్వాడీల అరెస్టులకు నిరసనగా మంగళవారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ఉదయం ధర్నా నిర్వహించారు. అంగన్వాడి వర్కర్స్ విజయవాడలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం రెండు రోజులపాటు జరుగుతున్న సందర్భంలో రాత్రి 12 గంటల ప్రాంతంలో వర్కర్స్ ను అరెస్టు చేసి దారుణంగా హింసించడం దారుణమని పేర్కొన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం కనీస వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ డిమాండ్ల పైన అంగన్వాడి వర్కర్స్ ధర్నా కార్యక్రమం చేపడితే డిమాండ్లు పరిష్కారం చేయకుండా అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని విమర్శలు చేశారు. గతంలో లాగా ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బడా పరిశ్రమలకు పైన ఉన్న మమకారం వర్కర్లు పట్ల లేదని స్పష్టంగా తెలుస్తున్నది. ఇదే మాదిరిగా కొనసాగితే ఈ ప్రభుత్వానికి ఇదే చివరి అవకాశం గా ఉంటుందని




కార్మికులతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వమైనా కుప్పకూలి పోవాల్సిందే బాగా అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు ఇది గుర్తు రావడం లేదా, నేను ఇంతే అని దుర్మార్గంగా పరిపాలన సాగిస్తే రాబోయే ఎన్నికల్లో కార్మికుల సత్తా ఏంటో నిరూపిస్తారని అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర పాలన అధికారులు పైన ఉన్నదని పేర్కొన్నారు .ఇప్పటికైనా న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేసి వర్కర్లను ఆదుకోవాలని ఏఐటీయూసీగా హెచ్చరిక తెలియజేస్తున్నాం. లేని ఎడల ఈ పోరాటం మరింత ఉధృతం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎన్ శ్రీరాములు, ఏఐటీయూసీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి కేవైరాజా, బిల్డింగ్ వర్కర్స్ రవి, ఇతర రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మహాసభలు జయప్రదం చేయండి - సిపిఐ నేత మురళి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మురళి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కేతారి రాధాకృష్ణ లూ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు సాగిస్తున్న ఏఐటీయూసీ అని 105 సంవత్సరాలుగా భారతదేశంలో ఏర్పడ్డ మొట్ట మొదట కార్మిక సంఘం ఏఐటీయుసీ అని కార్మిక వర్గాన్ని చైతన్య పరిచే ఐక్యపరిచి పోరాటాలకు సంసిద్ధం చేసి అనేక పోరాటాలు చేసి అనేక చట్టాలను సాధించిందని తెలిపారు. ఎనిమిది గంటల పని విధానం సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు కార్మికులకు



రక్షణగా అండగా ఉంటూ అనేక పోరాటాలను చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా కార్యదర్శి కేతారి రాధాకృష్ణ, శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు చారులత. రేణిగుంట మండల కార్యదర్శి వైఎస్ మనీ. పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి శ్రీకాళహస్తి రూరల్ కార్యదర్శి మించల శివకుమార్. తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్రపాక శీను. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి తుండు మల్లికార్జున్. ఏర్పేడు మండల సహాయ కార్యదర్శి రమేష్. జిల్లా సహాయ కార్యదర్శి ముని చందు. వీధి విక్రయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మేక జనార్ధన్. మురళి. ప్రజా సంఘాల నాయకులు మళ్లీ తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీల అర్ధరాత్రి అక్రమ అరెస్టులు అమానుషం: సిఐటియు

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని చలో విజయవాడ కార్యక్రమంలో నిరసన కార్యక్రమం చేపడుతున్న అంగన్వాడీలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం అమానుషమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన "చలో విజయవాడ" కార్యక్రమం నేడు ఉద్రిక్తతకు దారితీసింది. తమ న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నా చౌక్ వద్ద రాత్రంతా నిరసన తెలిపిన అంగన్‌వాడీ కార్యకర్తలను ఈరోజు తెల్లవారు జామున పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేయడానికి నిరసిస్తూ సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏ నిరసన ర్యాలీ స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి కొనసాగి గోడ గడియారం కూడలి వద్దకు చేరుకొని రోడ్డుపై బైఠాయించారు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేపడుతున్న అంగన్వాడి కార్యకర్తలను అరెస్టు చేయడం రాజ్యాంగ విరోధమని పేర్కొన్నారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న మహిళలపై బల ప్రయోగం చేయటం కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేశారు.అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాల కారణంగా సత్యవేడులో ప్రధాన రహదారులపై స్వల్ప రాకపోకలు స్తంభించాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై సాయినాథ్ చౌదరి, ఎస్సై 2 లావణ్య సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని నాయకులతో చర్చించినప్పటికీ ఫలితం లేకపోవడంతో బలవంతంగా నిరసనను విరమింప చేశారు. స్థలానికి స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి ఎస్సై 2 లావణ్య సిబ్బందితో చేరుకొని నాయకులతో చర్చించిన ఫలితం లేకపోవడంతో బలవంతంగా నిరసనను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సి టి యు నాయకులు అరుణాచలం, అంగన్వాడి సత్యవేడు ప్రాజెక్టు అధ్యక్షుడు శాంతి,కార్యకర్తలు మంజుల, కాంతమ్మ, భారతి, రమణమ్మ సుజనా,విజ, అనురాధ,రుక్మని,పూజ,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

